రామతారక శతకము

13239

ల్గన్న ఫలము। యెచ్చోటసత్యంబులచ్చోట నిత్యం
బు లక్ష్మీ సరస్వతులమరియుండు। యెచ్చోటధర్మం
బులచ్చోట దైవంబు జయము ఎల్లప్పుడు జెందుచుం
డు। యెచ్చోటభక్తుండు నచ్చోటహరియుండు ని
ధులఫలంబిచ్చు నింటనుండు। నీదుభక్తుని గుణములు
నిర్ణయింప।ఫలముభాగ్యముయిన్ని యుప్రస్తుతింప।
వశ మెయెవ్వరికైనను వసుధలోన॥ రా॥ పదివేల
గోవులు ప్రతిదినంబొసగిన పంచభక్ష్యాన్నముల్
పరగనిడిన। గ్రిహణపర్వమునందు గజదాన మొ
సగిన యశ్వదానంబులు నమితమయిన। పెక్కు
యాగంబులు ప్రేమతో చేసిన నితర ధర్మంబు
లు యెన్నియైన। తుల్యమగునట్టి నీనామ తుల్య
మునకు। హస్తిమశకాంతరమువాసియవునుగాక।
యింతఫలమని విధియింప నెవ్వడోపు॥ రామ. నా
పాలిదైవమ నామనంబుననిన్ను దలచి సేవించెద
తండ్రివనుచు। నామూల ధనమని నమ్మియు పొం
గుచు దండమర్పించెద ధాతవనుచు। నాతోడునీ
వని నవ్వుచుచేరుచు రంజిల్లుచుండెద రాజవనుచు।
నాకును గురుడవై నాతప్పులెన్నక కాచిరక్షించ

ను గర్తవనుచు। పెంచిపోషించి కాపాడుపెద్దవను
చు। పుత్రవాత్సల్య తండ్రికి పుట్టినట్లు। కృపకుపా
త్రునిగాచేసు కొనుముదేవ॥ రామ. బహుజన్మము
లనెత్తి బాధనొందగ నేల పరమపురుషునిగొల్చి బ్రబ
తుకవలయు। పరవాసనల చేవిక్రయమగవనేలశ్రీ
నివాసునిపూజసేయవలయు। విషయభోగంబులవి
ఱ్రవీగగనేలవిష్ణుచరిత్రంబువినగవలయు। అన్యదా
దులకొఱకనృతమాడగనేల హరిమీదికీర్తనల్ పాడ
వలయు। తనువుతథ్యంబు గానని తత్త్వవిధులు। సం
తతధ్యానులయిమిముస్మరించి। నిన్ను సేవింప
చుందురునీరజాక్ష॥ రా॥ ౨౦ ఈప్సితార్థములిచ్చియిహా
మున్దురక్షించిపరమందుమీసేవప్రాప్తిజేసి। అగణి
తంబైననీయాశ్రమస్థులలోనగణుతించిగ్రక్కున
గారవించి। భక్తునికృప జేసిపరిపూర్ణముగ నుంచి
నిజముగా దాసునినిర్వహించి। ప్రియముతోబిలిచి
తేప్రేమతోపాదసూపిరుభయహస్తమునిచ్చి యా
దరించి।మొకులయాచింప సేవింపనోప్పలేక। పె
తకికను గొంటినాపాలివేల్పవనుచు। మగుడజన్మం
బులేకుండమందుగోరి। రా॥ ౨౧ మూఢులరక్షించి

మొకమిచ్చుటదికీర్తి ద్రోహులగాచుటదొడ్డకీర్తి। పా
పకర్ములకెల్లపదమిచ్చుటదికీర్తి ఆత్మసంరక్షణయుమి
తకీర్తి। నీవాడననియుంటెనిర్వహించుటకీర్తి నేమ
దీనులబ్రోవపెద్దకీర్తి। సామాన్యజీవుల సంతసించు
టకీర్తిమునులరక్షించుట ఘనతకీర్తి। పెద్దలైనట్టిసం
సార పామరులకు।సరససాయుజ్యపదమిచ్చుటంతె
గాక।యనుచుసేవింతురీరీతియనుదినంబు॥రా॥ ౨౨
జంతుజాలమునందె జన్మించి కొన్నాళ్లు ఇతరజన్మం
బులు యెత్తియెత్తి। మానవదేహంబు మఱిమఱియె
త్తుచు నన్నివర్ణంబుల సరసిచూచి। యేపుణ్యవశ
మున నీజన్మమెత్తితి విప్రదేహంబిపుడు విమలచరిత।
ఈజన్మమందైననిప్పుడునీసేవమానక చేసెదమాని
వంద్య। వేదశాస్త్రంబులన్నియు వెదకిచూచి। త
ప్పగాకుండ నడుపనాతరముగాదు।శరణుజొచ్చి
తి నికనాకు శంకయేమి॥రా ౨౩॥ దశరథాత్మజనీ
కు దండంబుదండంబు వైదేహీపతినీకువందనంబు।
కౌసల్యాసుత నీకు గలుగుకల్యాణంబు జానకీపతినీకు
జయముజయము। అమరవందితనీకు నాయురా
రోగ్యముల్నత ఘనుద్ధర నీకుశరణుశరణు। నీలమే

ఘశ్యామనీకుసాష్టాంగంబుసురరాజ పూజితశుభ
ముశుభము । అనుచువర్ణించి భజియించుయాత్రతల
చి । నిలిచినన్నాగ్రవంతుండునిన్నెరుంగు । నతనిగను
గొని ఫలమెన్న నావశంబె॥ రా॥ ౨౪. భానువంశ
మునందు ప్రభుడవైజన్మించియఖిలవిద్యలనెల్లనభ్య
సించి । తాటకిమర్దించితపసి యాగముగాచి శిలను
శాపముమాన్పి స్త్రీనిచేసి । శివునిచాపముద్రుంచిసీత
నుబెండ్లాడి పరశురామునిత్రాణభంగపరచి । తం
డ్రివాక్యముకొరకుతమ్మునితో గూడి వైదేహితోడ
నువనముకరిగి । ఖరదూషణాదుల ఖండించిరాక్ష
సమారీచమృగమునుమడియచేసి । లంకకురాజైన
రావణాసురుడొచ్చి సతిగొనిపోవంగసంభ్రముడి
గి । సుగ్రీవుగనుగొనిసుముఖుడైయిప్పుడు వాలిని
వధియించివరుసతోడ । రాజ్యమాతనికిచ్చి రాజు
గాచేపట్టి కిష్కింధనేలించికీర్తివడసి । వాయుసు
తు చేతజానకివార్తదెలిసి । తర్లి సేతుప్రబంధించిత్వర
నుదాటి । రావణానుజుకభయంబురయమునొసగి।
ఘోర రణమందు రావణుగూలనేసి । యతనితమ్ము
ని రాజుగానమరచేసి । నతనిచెకొనిసురలెల్లనన్ను

తింప। రాజ్యమేలియయోధ్యకు రాజవగుచు॥ ౨౫. ౨౬.
దేహంబువిడుచుటదినముతా నెరుగడుక ర్మంబులో
చ్చుట గాన లేడు । మూడవస్థలలోన మునిఁగిలేవగ
లేడు ఆర్వురు శతృలనణచ లేడు। మగువలురము
లందుమమతమాన గలేడు నాడుమీదనిపల్కవదల
లేడు । అభిమానరహితుడై యాసలుడుగగలేడు
యుంచుక హరిమాయయెరుగలేడు। సంయుబ్రహ్మాం
బుతానగుటెరయలేక । బుద్ధిహీనులకడ కేగిపాం
డుచేసి। యుదరభరణంబుగానుసుర్విలోన॥ ౨౭.
నీతియెరుంగవు నిందకునోడవు చంచలంబెప్పుడుచె
డ్డ గుణము। వాయువేగముకంటెవడిగలవాడవై
పారెదవెప్పుడు వడుచుతనము । వేరువేరొకఁ్కటి
పిలుచుటయొకఁ్కటి చేరువకర్మంబుచెప్పలేవు । పు
త్రమిత్రాదులే పుణ్యలోకంబని సద్గతియెరుగవుజ
డుడవగుచు। మనసుయీరీతివర్తించుమందమతిని।
నడచినగరంబు కేగుటనయమెనీకుముందుతెలియ
క విహరించి మోసపోక॥ రా॥ ౨౮. యముని చే
పాశల నెట్లోర్చగావచ్చు నగ్నికంభమ్మునంటుగ
ట్టి। పాపంబునాకోటవలికించియొప్పించుచిత్రగు

పుట్టిలిది చెప్పమనుచు। తప్పక వారునాతప్పులన్ని యు జెప్పనుగ్రుడయిదూతలకొప్పగించిబాధించు వేళ నా బ్రతుకేలనోయని యేడ్వంగ నెవ్వరునచ టరారు। తెలిసివర్తించుయిప్పుడే తెలివిగలిగి। అను దినంబును శ్రీరామునాశ్రయించి। మొక్కి సే వించిగను గొంటి మోక్షపదవి॥ రా॥ ౨౯.

ముటిముటినామొక్కమూర్తత్రయంబులు ప్రఖ్యా తి జేసెదపాపహారణ। ఘరశీలుడయినట్టిధన్వంతిరి వారికితే దేహరోగంబెల్ల దెలిపినట్లు। గురుశిష్యు డయినట్టిగురువునుగనుగొని ముక్తిమార్గముకొర కు మొక్కినట్లు। రక్షింపదలచినరాజులగనుగొని ఆర్తుడై యన్నంబునడిగినట్లు। విన్న వించెదనా వార్తవిమలచరిత। అగణితంబైన కలుషంబు న ణగజేసి। నిర్మలాత్మునిగాజేయునిగమవేద్య ॥ ౩౦॥

ఎన్ని జన్మంబులనెత్తితి నేననితప్పక బలుకు నాతప సియొకడు। శత్రుల మిత్రుల సమముగాజూచు చు శ్రీహరినమ్మినసిద్ధుడొకడు। సకలేంద్రియం బులు సాధకంబునబట్టి ముక్తుడై యుండునా మునియొకడు। బ్రహ్మయీశివాడనిపలుకవ

చ్చు । గానియితరులు నేర్తురేకనుగొనంగ । సకల
వేదాంతములగలుగుసారమిదియ ॥రా॥ ౩౧. జప
ముదేవార్చనజెంపనిజన్మంబుతామసంబున జేయు
తపసితనము । పతిభక్తిలేనట్టిపణతుల వ్రతములుయు
జమూనుగూర్చనియాగములును । గురుభక్తిలేనట్టి
గూఢమంత్రంబు విత్తమార్జించెడి వేదములును । కా
సులార్జించేటి కన్యకా దానంబుధనముచాటున
గొన్న ధర్మములును । యెంచిచూచిననవియెల్లయే
మిఫలము । ఫలముదెలియంగ నేరక పాటిదప్పి । న
డచిననరకంబు కేగుటనయమెనీకు ॥రా॥ ౩౨. అఖి
లాండకోటి బ్రహ్మాండ నాయకనీవు ముచుకుందున
కు మోక్షమిచ్చినావు । ఆ కుచేలునిచేతి నటుకు
లుభక్షించియెడతెగనిసంపదలిచ్చినావు। శరణాగ
తత్రాణ శబరితెచ్చినపండ్లు అంచితంబుగ నార
గించినావు । వేదవేదాంగ యావిదురుని యన్నం
బు కోరివేడుకతోను గుడిచినావు । జానకీనాథమీ
దాసజనులయిండ్ల । తులసిదళమైన మీజిహ్వాతృ
ప్తినొందు । అచ్యుతానంత గోవిందహరిముకుంద
రా॥ ౩౩. ఆశ్రమధర్మముందాసనొందనివాడు స

త్యవాక్యంబెప్పుడుపలుకువాడు। శ్రీరామునర్చించి
సిరియుగోరనివాడు మమకారబుద్ధియుమానువా
డు। లబ్ధపదార్థంబులాభంబులనువాడు పరులకు
హితవుగాబలుకువాడు।అతిథివచ్చినజూచిహర్షమం
దెడువాడు చిత్తమెప్పుడు హరి జేర్చు వాడు।
యోగసంసారికీగుణమెంచవలయు। గాకశుభ
క్తివేషంబుగణనజేయ।వలదుసంసారబద్ధులవాంఛ
గాక ॥రా॥ ౩౪. పిష్టుపరి
సంగముల్ వలనొప్పవినువాడుపులకాంకురంబులు
పొడముువాడు। హరిగానగామది నాసకలిగినవా
డు సకలోపచారముల్ సలుపువాడు। అతనికర్చిం
చితాననుభవించెడి వాడుసుమతునికయువడి జూ
చువాడు। సాధుల మాన్యులసౌఖ్యపెట్టెడువాడు
మదిలోనశ్రీరామయనెడువాడు।పుణ్యపురుషుండు
భక్తుండుపూజితుండు। ధర్మమార్గుండుధన్యుండుధా
ర్మికుండు। కలడువేయింటనొకడుకడమలేదు
॥రా॥ ౩౫ తల్లిదండ్రులగన్న తాతముత్తాతలు తర్లి
పోయినవార్తతానుదెలిసి। జీవించు పెక్కండ్రుజీ
వకోట్లనుజూచి జనన మరణాదులజాడలెఱిగి। సా

ర్వకాలమునిల్చి సంపదలుండునా విభవంబు రాజుల
వింత జూచి। సారంబు లేనట్టి పాపపు సంసారమా వే
దనల చేత ననుభవించి। కనియు కానంగ జాలరక
ర్మవశులు। అస్థిరంబెల్ల స్థిరమనక వ నిబుధులు। స
న్నుతింతురు మిమ్ము సంతతంబు॥ రా॥ ౩౬-ఈషణ త్రి
త్రయంబు నీక్షించి మదిలోన మేలు లేదని విడుచు
మేటి యొకడు। సద్గుణంబులు తనకు సాహా
య్యమని తలచి స్వస్థుడై యుండునా సాధుడొకడు।
అష్టభోగంబుల యాభాస మని యెంచి తుచ్ఛంబు
గా జూచు ధన్యుడొకడు। విషయంబుల నుబట్టి విర
హింప జాలక సూటి దప్పక జూచు ముముక్షుడొక
డు। వనము పురమని కోరక వానయనక। యెండ
మంచు లటంచును యెరుగలేక। యుండు నీరీతి
యవధూత యుర్విలోన॥ రా. ౩౭ జన్మమెత్తిన ఫల
ము జగదీశ్వరుని యొక్క పలుమారు గుణకథల్
బలుకనైతి। బుద్ధి గల్గు ఘనము బుధుల చెంతను జేరి
హరి జేరు మార్గంబు లడుగనైతి। కాయంబు గల
ఫలము కర్మసంసారినై నీయందు చిత్తంబు నిలుపనై
తి। బహువత్సరంబులు బ్రతికిన బ్రతుకును సకల

తీర్థాచరణ సలుపనైతి । బాల్యకౌమారయౌవన
భ్రాంతిచేత । వ్యర్థమాయెను కాలంబు వేదవేద్య
ద్రోహిశరణంటి ననుగావుదొడ్డఘనత॥ రా. ౩౮
సంభ్రమించినఫలము సంసారరహితుడై భజియిం
చినిశ్చల భక్తుడగుచు । భక్తివాత్సల్యంబు భావంబు
లోనెరిగి యటుమీదసంధాన మమర జేయు । సం
ధానమార్గంబు సతమనినెరనమ్మి యమృతస్వరూ
పుడై యలరుచుండు । నడకచదువుల ఫలమిదిన
రులకెల్ల । కోటివిద్యలు నవియెల్ల కూటికొరకు ।
కొండ భేదించి యెలుకను గొనగవలయు॥ రా. ౩౯

మధుశర్కరాక్షీరదధిఘృతంబులకంటె రా
మనామామృతరసముతీపు । పనసజంబుద్రాక్షఫ
లరసంబులకంటె రామనామామృతరసముతీపు ।
కదలికామకరందఖర్జూరములకంటె రామనామా
మృతరసముతీపు । నవసుధాపరమాన్న నవనీతము
లకంటె రామనామామృతరసముతీపు । రామనా
మంబునకు నేమిరాదుసాటి । రామనామంబు సే
వించినారదుండు । బ్రహ్మఋషియయ్యెనిహామం
దుబడవినొంద॥ రా॥ ౪౦. శ్రీమంతుడగురామచం

ద్రుల దలచితే నరచేత మోక్షంబునందినట్లు । జి
యరామనామంబుజపముగాపించితే జీవాత్మకును
ముక్తిజెందినట్లు । కాకుత్స్థతిలకునిగన్నులజూచితే
బహువేదలకుధనంబబ్బినట్లు। శ్రీరామచంద్రునిసే
వింపగలిగిన నష్టభోగంబులు నమరినట్లు । గరుణగ
లయట్టిసద్గురుగలిగినట్లు । జీవనదులయందుస్నా
నంబు జేసినట్లు । కుటిలములులేకజ్ఞానంబుకుదిరిన
ట్లు ॥రా॥ ౪౧. ఓరాఘవాయనిఒకసారితలచితేదుః
ఖతాపములన్ని దొలగిపోవు । ఒనరరెండవసారిరామా
రాఘవాయన్న బహుభోగభాగ్యసంపదలుగల్గు
చెలగిమూడవసారి శ్రీరామయన్నను ముక్తుడై
వైకుంఠమునవసించు । రమణనాలవసారి రామ
చంద్రా యన్న నతిబుణస్థుడవయ్యనీవు ।అల్పసం
తోషసులభుడవగుదువయ్య । యెలమియాజీవప
ర్యంతమరయమిమ్ము । దలచువారికినాపదల్దొలగు
టరుదె ॥రా॥ ౪౨. కీడు మేలని రెండు క్రిందటిజన్మంబు
సంగ్రహించినయట్టిసంచితంబు । అనుభవింపుచు
నరులాత్మతథ్యములేక మేనెల్లతమదని మెచ్చుకొను
చు । కీడువచ్చినవేళ క్రియకోర్వజాలక పాపంబుద

లేతురు భ్రాంతిచేత । నట్టిపాపంబు తాననుభవింపు
చునుండునాయని సంసార పాశములను । బద్ధుల
యియుండుదుజనుల్పొందలగుచు । పాపఫలము
లు భాసురభ్రాంతిగాక । వలదుయితరులవలెనట్టి
వాంఛగోర॥ రా॥ ౪౩. కర్మశేషమువల్లగలుగునుజ
న్మంబు జన్మహేతువువలన జేయునతండు।మూఘుడయి
యుండపరేముచ్చటదెలియక బద్ధులైయుందురు భ్రాం
తితోడ । తనువుసంసారంబు తథ్యంబని తలంచిహ
రినామభజనయందాస్థలేక । అనుదినంబును నరు
లాసక్తుడైనట్టిపుత్రమిత్రాదులే పుణ్యమనుచు । ప
రులయాచించిపీడించిపాపమొంది । పుట్టునీరీతికా
లంబుపృథివిలోన ।మిమ్ముచింతింపచేయడేమిపదం
బు॥ రా॥ ౪౪. రామరామాయనిరంజిల్ల నావంతు
నిజముగారక్షింపనీదువంతు । అపరాధినని పల్క
యాచింపనావంతు నిజముగారక్షింపనీదువంతు।నీ
పాదపద్మంబు నెరనమ్మనావంతు నిజముగారక్షింప
నీదువంతు । నొరుల సేవింపకయోర్చుటనావంతుని
జముగారక్షింపనీదువంతు । నేనుపంతంబుదప్పకని
న్ను గొలుతు । నీవుపంతంబుదప్పకనిర్వహించు ।

పంతమిదినీకు నాకునుపరమపురుష॥ రా ॥౪౫. గో
వుమందలకోటి గోదానమొసగిన సరిరావుమీనా
మసంస్మరణకు । కాశీప్రయాగగంగాదితీర్థంబులు
సరిరావుమీనామసంస్మరణకు। బహుయజ్ఞములుచే
సిప్రస్తుతికెక్కిన సరిరాదుమీనామ సంస్మరణకు
వేదశాస్త్రంబులువె
దకిచూచినగాని సరిరావుమీనామ సంస్మరణకు ।
నెంచ గాసిన్ను వశమె బ్రహ్మాదులకును । బు
ధజనస్తోత్రసద్గుణ పుణ్యచరిత । అఖిలసురవంద్య
దివ్యపాదారవింద॥ రా॥ ౪౬. అల్పులమాటలకాస
పడగ నేలఫలము బూరుగ జూచిశ్రమసినట్లు । నీ
చులమాటలు నిశ్చయింపగనేల సీరుగట్టితెమూట
నిలిచినట్లు । గుణవిహీనునిమాటగురిసేయగానేల
గొడ్డుగోవుల పాలుగోరినట్లు । కపట ఘాతకుమా
ట కాంక్షసేయగనేల కలలోనమేలుదాగన్న య
ట్లు । పామరులమాటనెంతైనపాటిజేసి । అడుగగో
రెడు వారిదే యల్పబుద్ధి । నీతిమంతులకిపియెల్ల ని
శ్చయములు॥ రా॥ ౪౭. శ్రీరామనామంబుచిత్తాబ్జ
మునసిల్పినామనోచనభవుశువాసికెక్కె । కాను

త్స్న తిలకునికరుణారసంబున కల్పాంతరస్థితికపి వహించె। ఖరవైరిపదరేణుకణములు సోకినకర్మ ముల్బాసెను కాంతకిపుడు। పులుగులరాయడురఘుపుంగవుని తెంచినిర్వాణపదమందు నిలిచెవే డ్క। హాటకాంబరులక్ష్మీశునాత్మదలచి। కూర్మినరులార మోక్షంబు గొల్లకొనుడ। రామనామామృతంబున కేదిసమము॥ రా॥ ౪౮. సకలభూతవ్రాతసంఘవిధ్వంసంబు రామతారకమంత్రి రాజమరయ। సకలరక్షోవీరజాలనిర్మూలంబు రామతారకమంత్రరాజమరయ। సకల పురాణాదిసన్నుతతత్వంబు రామతారకమంత్ర రాజమరయ। సకలతీర్థామ్నాయ సారసంగ్రహవేదిరామతారకమంత్రరాజమరయ। సకలమునిజనచిత్తాబ్జపాదభృంగమైన శ్రీరామనామంబు లనుదినంబు। స్మరణసేయుడిజనులారసత్ఫలంబు॥ భార్గవనందనుబాహుబలంబునుభంగమొనర్చిన ప్రాభవంబుగాధినందనుయజ్ఞకార్యంబుసమకూర్పవికటితంబయినయాప్రాభవంబు। వాసవతనయుని వసుధపైబడవైచి వన్నెనకెక్కిన వైభవంబు। రావణుడాదిగారాక్షసా

వలెనెల్ల నాశ మొనర్చిన నైపుణంబు। నిట్టి కార్ముకదీ క్షాధురీణుడయిన। భూమిజాధీశ మిష్టును బుద్ధి యందు। దలచి కైవల్యమందిరితత్త్వవిదులు॥ రా॥ ౫౦
నాముద్దులయ్యను నాదేవదేవుని నాపిన్నయన్న సునామురారి। నారత్నమునుబట్టి నాబంగరయ్యను నానిధానము రాము నావిష్ణు। నాకూర్మిశౌరిని నాబ్రహ్మతండ్రిని నాదీన నాథుని నాదువిభుని। నామనోనాథుని నానోముఫలమైన నాజానకీధవు నామహాత్ము వెదకికీర్తించి చిహర్షించి వేడుకొనిన। నఖిలసంపదలిప్పుడునమరినట్లు। తప్పుత్రోవలబోయిన ధన్యుడౌనె॥ ౫౧. చెడిపోక నామాటచిత్తమందుం చుడి దేవాధిపునిమహాదేవుజపము। నియమంబుతో నైననేర్పుతో నైననుభయముతో నైననుభక్తినైనశక్తి తోనైననుయుక్తితోనయిననుశాంతంబుతో నైననసరసనయిన। రాకపోకలనైనరమ్యంబుగానైననాటపాటలనైననలసినైన। సొక్కిమైననుమిగులగసామసిలయిన। నోంటినైననుగుంపుగూడినైన। జేసి కైవల్యమందుడీసిద్ధముగను॥ రా॥ ౫౨. శ్రీజానకీనాథశ్రీరామ గోవింద వాసుదేవముకుందవారిజా

క్ష । శ్రీరంగనాయక శ్రీవేంకటేశ్వరప్రద్యుమ్న
యనిరుద్ధ పంకజాక్ష । శ్రీరుక్మిణీశ్వర శ్రీహృషీకే
శుడనారాయణాచ్యుతనారసింహ । శ్రీరమావల్ల
భ శ్రీజగన్నాయక శ్రీధర భూధర శ్రీనివాస ।
రామజయరామరఘురామరామరామ । యను
చుదలచిన నామములాత్మయందు । కష్టములను దీ
ర్చిరక్షించు గారవించు ॥రా॥ ౫౩. కడవాడనానీవు
కన్నులజూడవుసీబంటుబంటునుసీరజాక్ష । చెడ్డవా
డనునన్ను సరకు సేయవదేమొపతిత పావనబిరు
ద పద్మనాభ । వీడెవ్వడనినన్ను విడనాడినోంపకు
కరుణాసముద్రయోకమలనయన । వేరుజేసియు
నన్ను వెలితగాజూడకు గోపాలభూపాల గోపవేష
। ఆదిదేవ పరంధామ యవ్యయాత్మ । శ్రీరమానా
థ్రశితపోష శ్రీనివాస । కాచిరక్షించుమికనన్ను
కామజనక॥ రా॥ ౫౪.

చిన్నముద్దులయన్న చిన్నారిపొన్నారిసుర
భూజమాకారసుందరాంగ । నన్నుగన్నయ్యసీక
న్యుడగాను వేనవ్వులు సేయకు నాగశయన । ది
క్కుమాలిననన్ను దేవరప్రోవుమీ । చక్రిసినాపా

లచక్రిపాణి। అక్రూరతోనన్ను ఆదరింపుము వేగ నిక్రూరుంబుసేవాడనీలవర్ణ। అనుచు వేడితిరక్షింపుము రసిననన్ను । నెంత లేదననీమది నెంచవలదు। కరుణ జూడుము నామీద కామజనక॥ రా॥ ౨౬. ఎంతని వేడుదు నెంతనిదూరుదు నెంతనిభాషింతు నేమి సేతు నెంతనిచింతింతు నెంతనిభావింతు నెంతని సేవింతు నంతమటర। నేనెంతనగవశమె యిందిరారమణ నీ సచ్చిదానందసౌందర్యమహిమ। చెప్పచూడ నుచవుల వినంగను శక్యమెవ్వరికినాస్వామినీదు। వేద భాషలువర్ణింపవేయునోళ్ల। శేషునకునైనవశమా నె శ్రీనివాస।గానమనుజుండ వర్ణింప నేరనయ్య రా॥ ౨౭. మాయలవాడవే మాయలన్నియుచూడ జలధులన్నియుమాయజనులుమాయ। సూర్యుండునీమాయచుక్కలు నీమాయయింద్రుండునీమాయ చంద్రుండు నీమాయ। మెరయనగ్నియును మేఘంబులునుమాయ యురుములునీమాయ మెరుపుమాయ। వర్షధారలుమాయ వానకాలము మాయ చలికాలమునుమాయ చలియుమాయ। యిట్టిమాయలుగట్టిగానుర్విని లిపిజనుల కెల్లనుగర్వము

ల్గలుగ జేసి । జగతి నడుపుమనీరీతిశాశ్వతముగఁ
నీచమీనముగానీచప్రవృత్తినిఁజొచ్చి సోమకుఁజంపిన
సుభగరామ । తలఁతేనివాఁడ వైతగఁ గొండ మోసిన
పతితపావనబిరుదుపద్మనాభ । మిట్టిరోమంబులమే
దినిమూఁతితోఁద్రొబ్బుచు విహరించుదుష్టవరాహ । న
గముసింగంబవైబెగడిపఁకాయని యుదరంబుఁభేదిం
చుసురగణేయన । తిరి పెంపువాఁడవైముఱియుచు
గొడ్డంటి తిరుగుచు హరివైతిపిరిగొల్ల । తనువు గ
యికొని వ్రతములు డొలఁగ జేసి గుట్టుమెక్కి
నశతకోటికోటిమదన । మోహనాంగప యాని
ధిముద్దులయ్య॥ రా॥ ౫౭. కేశవదేవునికీర్తనానలము
చే కలుషాటవుల నెల్లఁగాల్పవచ్చు । వాసుదేవస్మరణ
తరణిచేసంసార వార్ధిదాటగవచ్చు వసుధలోన ।
శ్రీరామదేవుని చింతన జేసితేపాపసంఘములభం
జింపవచ్చు । పద్మనాభస్తోత్రభవ్యగొడ్డలి చేతదురిత
వనాటులందుంచవచ్చు । గానగుమతులుమిమ్ము
ను గానలేక । వెఱ్ఱిత్రోవలఁబోదురు వెరపులేక । త
లచి సేవించువారికి దివ్యపదవి॥ రా॥ ౫౮. మహిలో
నఁబుట్టికైమానహీనుని వెంట వెంటనేదిరుగుచు వెఱ్ఱి

పట్టి । నటువలె రాక్షసియంటిన కైవడిగ్రహము
బట్టినరీతికష్టమతని । నడుగబోయినవారలదలిం
చిపొమ్మన్న గద్దించి తలవంచి కండ్లనీళ్లు । గ్రుక్క
చుమదిలోన సొక్కుచునటుమీదనినుు జీరుకొంచు
రునిజముగాను । దీనజన మందిరాంగణదేవభూజ ।
వెనుక కడతేర జూతురువేడ్కతోడ । నట్టినిన్ను
ను సేవింతునహరహంబు॥రా॥ ౬౦. యెంతలకేగిన
నీసేవ చేసిన చలమునైననుచనువునైన । బంగా
రు పనినైనశృంగారములనైన సుద్దులనైననుముద్దు
నైన । యాతలనైనను రాత్రులనైనను ఉపవాసము
లనైననుబ్రియైన।జపములనైననుతపములునైననుక
లుగదుమీదివ్యఘనపదంబు।భక్తి పేసిన్ను దలచిన భా
గ్యవంతు। లిందురమ్మను వేడుకతోడనుండి। ప్రి లు
దురు ానననుగావుపంకజాక్ష॥ రావణుజంపిన ామ
భూపాలుని సేవించుడీ మీరుజనము ార । సేతుబం
ధను రాము నేలమెచ్చరుమీరు తలపర దేటికోటిధ
న్యులార । ఘ నజటాయువుకిచ్చె ా భీ్యపదమనివి
యెరుంగరదేమివిమతులార । యొక్కబాణంబు
న వాలినిబడ వేసిసుగ్రీవుబ్రోచెనుసుజనులార।యు

ట్టిత్రైలోక్యధాముని యింకనైన। తలచరదియేమి పాప మోధన్యులార। భూమిజానాథుఁడొసగునుపు ణ్యపదము॥ రా॥ ౬౨. పద్మనాభునిమీద పాటలుపా డుఁ డీభవబంధ ములుమాయభద్రమగును । కమ లామనో నాథుకన్నుల జూడుఁడీ నేత్రములగ్గల ఫల ము నెగడియున్డు। శ్రీగదాధరు సేవజేయుఁ డెల్ల ప్పుడు రోగముల్ దొలగినీరోగియగును। కోదండ రాముని కోరిభజంచుఁడీ శత్రునాశనమగుసమ్మతము గ। నిట్టిలీలావతారునినీశుహరిని। బలునితమ్మునిగో పాలబాలవిభుని। పరగనుతియించిసంపూర్ణ పదవి గొనుడీ॥ రా॥ ౬౩. పారెడిపారెడిబావమరిదికిబండి దోలినన్నను వెన్న దొంగవాని।గొల్లముద్దులచిన్న గుబ్బెతలనుగూడి విహరించుగోపికావినుతకృష్ణు। అడవిపెరగలిమేతయావంతబోకుండ యెత్తిమింగి న యట్టిమేపుకాని । తనసాటివారల తగుబాలు రనుగూడిపామునుమర్దించుభవ్యచరితు। దేవనాశ్రి తధేవునిదేవదేవు । జగములన్నియుబుట్టించు సం హరించు। పోసగరక్షించువానినాబుద్ధితలతు॥ ౬౪. కౌసల్యసుతరాము కరుణాసముద్రునిగంగాదినది

శ్రీరస్తు

రామతారక శతకము

ఇది

భక్తిరసప్రధానముగునది

మంగు వెంకట రంగనాథరావుగారివలన
ముద్రించి ప్రకటింపబడియె.

మొదటికూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.
1913

శ్రీ వెంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల.

వెల 0—1—0

పాద కమలయుగళు । ఖండేందుధరచాప ఖండ
నజగదేకమండనుబ్రహ్మాదిమౌనివంద్యు । తాటకాం
తకురాము దైత్యసంహారునిమునియాగరక్షుని మో
హనాంగు పరశురామునిగర్వభంజనులో కైకరం
జనురఘురామునుఘనతమౌళి నెందు సేవింతుకీర్తింతు
నేర్పుతోడ । బుద్ధిగలిగిననీదగు పుణ్యపదము । గని
ప్రమోదింపవలయును గష్టపడక॥ రా॥ ౬౫. ఏల
సేవిన్చరోఏలభావిన్చరో శ్రీరామ నామంబు చి
త్తమందు । మాటలాడుచునైనమరచియునైననువి
రుకనైనదినంబు ఎరుగలేరు । దివమునందైననుతి
విరిరాత్రులనైనసన్ధ్యవేళలనైనసన్దడైన । భ్రమత
చేనైననుభయమునొందైననునోపకనైనను నొప్పి
నైన । సకల లోకాధినాథుని సర్వసాక్షి । యాదిదే
వునిచిన్మయానందమూర్తి । బుద్ధిదలచిన దురితము
లెబ్బ్వుటరుదె॥ ౬౬. తెలిసి తెలియగలేరు తెలివియే
మొల్లరోమాయలబడిలోక మమతతోడ । రామ
భూపాలునిరమ్యాక్షరంబులు సేవేళనైనను నెప్పుడై
న । పనిసేయువేళైన పనిలేకయున్నను చనువే
ళనైననుచనువునైన । భయమునొందైనను భ్రమ

తోడనైననుగలుగక యన్నులకలిమినైన । పరమక
ల్యాణ పరిపూర్ణభద్రమూర్తి । వెన్న దొంగనుగోపా
లవిభునిఘనునిబుద్ధిమించిన జనులకుపుణ్యాపదవి॥ ౬౨
పరకాంతలనుగూడి భంగంబునొందక పరధనంబుల
గోరిపట్టు పడక । పరులనుగని వేడ్కఁ పరిహాసమొం
చక పరులనింపించక భయములేక । పరులయిం
డ్లను జేరిపాపముల్సేయక పరదారలనుబట్టిభ్రమ
లపడక । సిరులకాశించక పరులవెంటకుబోకపర
సేవసేయక పట్టుగాను । మన్మథుని గన్నవానిని
మాయకాని । శంఖచక్రాబ్జములవాని శౌరినెపుడు
। వర్ణనను జేసిపల్కుఁడి వందనముగ॥ ౬౩. మీన
మైజలధిలో మేనుసుదడియక వేదముల్ దెచ్చినవే
ల్పువాని । తాబేటిరూపున తగమందరాద్రిని వీపున
నిల్పిన విభవశాలి । పందిరూపంబున పరిపంథిబరి
మార్చి క్షోణిమీదనునిల్పు గోత్రధరుని । మెకముల
సామియై మేటిదైత్యునిబొట్టచించిచెండాడిన సిం
హామూర్తి । పొట్టివేసమున బలిదైత్యుభూమిద్రొక్కిఁ
రామరఘురామ బలరామ బౌద్ధకలికి । నీతుల ।
వినుతి సేయుడిరేతిగాను॥ ౬౪. రుక్మిణీనాథుని రూప

వర్ణన జేసెసత్యభామనుగూడుశౌరిగనుడి । జాంబవ
తీవనసంచారువేడుడీసూర్యవంశేశు నిసుభగమూర్తి
। మిత్రవిందావిభుని మేటికీర్తించుడి భద్రపుత్రౌనా
థుపాదు డెలమి। శ్రీశథాత్రీశునిచెలువుగ్గడించుడీ
లక్షణాగ్రజు జగద్రక్షణాఢ్యు । నట్టిశృంగారవ
స్తువునట్టిఘనుని । నట్టివీరునిదలచిన నెవ్వడైన ।జగ
ముకైవల్యపదవినిజెన్నవచ్చు॥ ౭౦. అన్ధునిచేతికినద్దం
బునిచ్చితే జూచునాతన మోము సున్దరన్ను ।కుంటి
వానికినొకగ్ర గుఱ్ఱంబునిచ్చిన నెక్కునాతనశక్తినె
న్నడైన । మన్దునకెవ్వనసతిగల్గినేనియు కామం
బుదీర్చునాకాంక్షదీర । అల్పులకొకవేళయర్థంబు
గలిగితెతెలివితోనిచ్చునా తెగువతోడ । తన్ను తెలు
సుకొనక తనశక్తియెరుగక ।ధరణిసంపదలన్ని యు
తనవటన్న । లేదులాభంబుతనకొక లేశమైన॥ ౭౧.
శ్రీరామజయరామ సినుబన్ధనరామ కారుణ్యసిన్ధు
గమ్భీరరామ । వారిజోదరరామ వైకుంఠపతిరామ
దీన నాయక దేవ దేవ దేవ । కౌసల్యాసుతరామ
కాకుత్థ్సకులరామ కంసమర్దనశుభాకారరామ ।
మూవఘూధరరామ మానవేశ్వరరామయాదిత్యకు

లజ సర్వాత్మరామ । కర్మభంజనలోకలోకాధిరా
మ । నిర్మలాత్మకయయోధ్యా నిలయరామ । నీవెగ
తిమాకు రక్షించు నిగమవినుత॥ ౭౨. యెన్ని జన్మం
బులు నెత్తితినో కాని మాధవు దలవక మన్దమతిని । వె
తలబొందితిగాని యవనిమీదనిపుడు కాకుత్థ్సు కా
నక గర్వమతిని । కాయంబులన్ని యుమాయంబు
లాయెను గోపాలునుతి లేక గూలెక్కితిని।ఎందరు తలి
దండ్రులేమైరి యిప్పుడు రాఘవుదలచక రట్టుపడి
తి । ఇంకనైనను రఘురాముని నిపుడు మఱని । బుద్ధిలో
నన్యమార్గంబు బోడమనీక । యనుదినంబును శ్రీ
రామునాత్మదలతు॥ ౭౩.

ఓర్పుగనుగొనవలసియొరసిచూచెద వేమొ
పట్టవలసినకొమ్మపట్టినాను । వదలుమాయనిన [illegible]
వారించినను గాని మేల్కొని గట్టిగా పదలువాడ ।
ఆలా గాదని యాయాసపెట్టితే ముకుళితహస్తు
డై మ్రొక్కువాడ మ్రొక్కినగైకొక మోసబు
చ్చెదనంటె పాదాలవిన ముట్టువాడ । తల్లివైనను
నీవె తండ్రివైనను నీవె దాత మ్రొక్కెంచునాదైవ
మనుచు । పాహిమామని పలుమారు పలుకువాడ

వాసుదేవుని పూజ వదలక జేసితే వైభవంబులుగలు
గు వసుధలోన । గోవిందునెప్పుడు గొలిచి సేవించి
తె సంపద లెప్పుడు చాలగల్గు । నారాయణస్మరణన
మ్మక యున్నితే భుక్తి ముక్తియు రెండుబాసగనిచ్చు । వి
ష్ణుసంకీర్తన విడువక జేసితే దారిద్ర్యదుఃఖము
దలగిపోవు । నరుల కెల్లనుహరి సేవనయముసుమ్మి
అఖిలసంపదలును గల్గునాశ్రితులకు । సకలదురి
తములెల్లను సమసిపోవు॥ రా॥ ౭౫. పంకజాసనజ
నక బ్రహ్మాండనాయక పంకజలోచన పరమపురుష ।
శంకరవందిత సంకర్షణవతార పంకజాక్షవిలోలప
ద్మనయన । లక్ష్మీశ యోగీశ లక్ష్మణాగ్రజ రామధా
త్రీశ యోగీశ ధర్మహృదయ । సకలలోకాతీత సర్వ
గుణాతీత యకలంక సూర్యకోటిప్రకాశ । సకల
జీవద యాపర సార్వభౌమ । క్షీరసాగరశయన ర
క్షింపవయ్య। నిన్ను నేనమ్మియున్నాను నీరజాక్ష ౭౬.
నీలమేఘశ్యామ నిగమగోచర రామ ఫాలలోచనవి
నుత పరమపురుష । దశరథనందన తాటకిమర్దన ఇ
న్దీవరేక్షణ జనకు లేశ । అయోధ్యాపురివాస యాశ్రి
తజన రక్షకల్యాణగుణహార కంసహరణ । విధిశివ

రక్షక విష్ణుస్వరూపక బుధజన పాలక పుణ్యపురుష
జానకీనాథ మీకునుజయముజయము। సకలబ్రహ్మాండ
నాయక శరణుశరణు। కాచిరక్షించునన్నుసుకా
మజనక॥ ౭౨. రామనామామృతరసము ద్రావక దా
మున్న జామీళుడు ముక్తుడగుట। రామనామామృ
తరసము ద్రావక దాముని పత్ని శాపవిముక్తయగు
ట। రామనామామృతరసము ద్రావక దాయపవర్గ
మబ్బెఖట్వాంగునకును। రామనామామృతరసము
ద్రావక దా కలికి చిలుకను బెంచి కనెనుముక్తి। రా
మనామామృతంబు సంరక్షసేయు। ముక్తిమార్గం
బుగలుగును మూఢులకును। రామనామామృతం
బునరసికులకును॥ రా॥ ౭౩. పంకజాక్షుని పూజపలు
మారుచేయక పరులనిందించుట పాటియగునె। వి
ష్ణుసంకీర్తనసల్పినులవినకను పరుల మెచ్చుటనీకుభ్రా
న్తియగునె। శేషశయనునిచాలచెలగికీర్తించక పరు
లకీర్తించుట భవ్యముగునె। నారాయణస్మరణసమ్మ
కయుండక పరదేవతలభజన పాటియగునె। శ్రీర
మానాథుడెప్పుడు జిహ్వాయస్థు। పుణ్యపురుషులైననరు
లెల్లపొందుమీర। తలచువారికి మోక్షంబుతథ్యము

రయా॥ ౭౯. సాకేతపురిరామ శరణుజొచ్చితినీకు ర
క్షింపవేనన్ను రామచంద్ర। దయతోడ బ్రోవవేద
శరథాత్మజననుకరుణతో బ్రోవవే కమలనయన।
కౌసల్యసుతనన్ను కాచిరక్షింపవే మన్నించవేన
న్ను మదనజనక। జానకీపతిచాల సత్కృపతో నా
కువిజయంబునియ్యవే వేదవేద్య। పరమపద రామ
గోవిందపద్మనాభభక్తవత్సలలోకేశ పరమపురుష।ఖ
రచరితార్ధదుష్టవిదారశూర॥ ౮౦. నేత్రముల్ గలఫల
మునెమ్మితో మీమూర్తినుస్థిరత్వంబున జూడ నైతి జి
హ్వగలిగిన ఫలముశ్రీహరినామము తాల్మితో మత
న్నెప్డు దలచనైతి। శిరముగలిగినఫలంక్షితిమీదసా
ష్టాంగముగ చక్కగాసాగి మ్రొక్కనైతి। కర్ణ
ముల్ గలఫలము ఘనమైననీకథ ల్వివరించిబుధుల
చేవినగనైతి। హస్తములుగలిగినిజాలననుదినం
బుశాంత మొనరస్గపూజలుసలుపనైతి।చరణములు
గలిగిమీసేవజేయనైతి॥ ౮౧. నాసాపుటముగల్గియ
నుదినంబుతులసిదళవాసనలచేతదనియనైతి। సం
సారమనుమహా సాగరంబునమున్గి శ్రీరామభజన
నేజేయనైతి। బాల్యంబుననుచోరబాధకత్వముజెం

దినీయన్ను భక్తియునిలుపనైతి । యౌవనంబునకా
మ్యమోహంధమునుబో వికారాహకంబున బుద్ధికుడుప
నైతి । నెంతపాపినోగాక నేనెన్నడైన । దేవుడవునీవె
దిక్కని దెలియనైతి । గానమున్కృతమెంచక గా
వుమన్న ॥రా॥ ౨౨. శ్రీరామవినుము నేక్షితినిజన్మిం
చినవిధము నెవరితోనువిన్నవింతు । తల్లిదండ్రులు
నాత్మతనయులుబన్ధువులన్నదమ్ములు దేహసుతులుస
ఖులు । అక్కచెల్లెండ్రమనుమరాళ్లునాప్తులనితరబ
న్ధువులెల్ల నిష్టసఖులు । వరులునావారనిచాటించియె
ప్పుడు జనలోకములనెల్ల సత్యమనుచు । భార్యార
తికేళి సంబన్ధభరితమనుమర । రాజ్యకష్టాభిమానున్డ
రాజసమున । మంత్రికార్యావలోకన మాచరించు
రా॥ ౨౩. ఇలనుబుట్టిన వారలెన్నరిబుఘులైరెవరితో
నెటువలెవిన్నవింతు । తల్లిదండ్రివి దాతవుభ్రాతవు
ప్రభుడవుగురుడవుదాస్థపుడవు । నిప్పుడక్కగనింకనె
వ్వరితోడను బల్కుడునెటువలె పరమపురుష । ఆ
త్మరక్షకనిన్నెయాశ్రయించితినయ్యకాచిరక్షించు
మీ కమలనయన । సమలాభంబుగోరగనెన్నడైన
గోర్కెలెల్లనునాకు చేకూరుచుస్తు । దీనరక్షకనా.

కను దిక్కు—నీవె॥ రా॥ ౨౮. తోఁచితోఁచక నేనుతొ
దరిమీఁచినట్లుచేయక సంసారజలధిమున్నిఁ। నడచిన
దవక కృష్ణయాహారవాన్చలు పదపడి మోహాసం
భ్రాంతిజెన్ది। తెలిసి తెలియక కర్మదేహావాసన జెంది
తరిగోరిమిమ్ము నేదలచనైతి। మరచిమరువక నిత్యా
మార్గంబులను మిమ్ముదలచక నింద్రియ తతులదగి
లి। ఇట్టిపాపాత్ముడనునన్ను నెలమినెప్డు। కాచిరక్షిం
చు మన్నించు ఘనతమీర। కృపకు పాత్రునిగాజూ
డు కువలయేశ ॥రా॥ ౨౯. జననిగర్భమునన్ను జని
యించినది మొదల్ బాల్యంబునను గొంత ప్రబలు
చుండి। నటుమీద గోమరుప్రాయంబున కొన్నాళ్లు
తల్లిదండ్రుల ప్రేమదనరియున్న। యౌవనప్రాయం
బుననుసతికీడలనింద్రియంబుల ప్రేమనెప్డుదగిలి।
ముసలితనంబునమునుగుచు కొన్నాళ్లు కార్పణ్యా
ములచేతకష్టపడుచు। ఇట్టికాలంబుననునిన్ను నె
రుగలేక। వృద్ధిబొందితిప్రకృతిచేవిశదముగను। కరు
ణజూడుమునన్ను నుకర్మునక॥ రా॥ ౩౦. శ్రీరామ
నాపైదచిత్తంబురాదాయె నాతల్లిదండ్రడనీనమ్ముకొం
టి। దశరథాత్మజనీకు దయయింత లేదాయె నా

యులవేల్పునినమ్ముకొంటి। సత్యసంధుడ నీవుచనువి
వ్వలేదాయెనా ప్రాణవిభుడనినమ్ముకొంటి। భక్తవ
త్సలనీకు భావంబులేదాయెనా మూలధనమనినమ్మ
కొంటి। దూరవలసెనునీరీతిదురితహరణ। నిందలే
కుండ చేపట్టినిర్వహించు। పసులనిన్నించ నాకేలపర
మపురుష ॥రా॥ ౭౭. మూఢుడమూర్ఖుడు ముచ్చటా
డగవింత దీనులకల్పులదిక్కువింత। కోతికోణంబు
లుగూడియుండగవింత కుక్కనక్కలుగూడి కూ
యవింత। కోపితోకుటిలుండు కూర్మిజేయుటవింత
కపటఘాతకులెప్పుడు కలయవింత। మంత్రులతో
మంత్రి మచ్చరించుటవింత కీడు మేలెరుగనికీర్తివిం
త। ఎంతవారికిలబ్ధంబులింతెగాక। ననుభవింపగనే
ర్తురెయధములెల్ల। సుజ్ఞానినన్నతిఘనతయశముదా.
శ్రీరామనీవునాచిత్తమందేనిల్చిరక్షింపవయ్యా నన్ను
క్షయముగ। నన్ను రక్షింపనునాథులెవ్వరు లేరునా
స్వామినీవనినమ్మినాను। తల్లివైనను నీవెతండ్రివైన
ను నీవెవేదాన్తవేద్యునిన్ వేడినాను। అయోధ్యానా
థాయన స్సస్వరూపక ఈవేళనీవునన్నేలుకొనుము
నన్ను రక్షించుమనినిన్ను నమ్మినాను। నమ్మజాగాల

[illegible] నెమ్మితోడ । నీకుప్రియుడని మొఱ్ఱలిడితినీర
[illegible]క్షు॥ రా॥ ౫౯. దీనదయాకరదీనరక్షకనీవుకావవె
నన్నిప్పుడుకమలనయన । పరమాత్మపరమాత్మపలుకు
బొంకించకు పలుకులమీపాదపద్మసేవ । కమలేశక
టాక్షకరుణతోరక్షింపు పంటువివ్వవెనాకుపద
ఊకి । లక్ష్మీశలక్ష్మీశలలిమీరఁగానాత్మనెలివిరక్షింపవె
నీరజాక్ష । పద్మలోచనవరసుతపారిజాత । స్వామిర
క్షించుమికనన్ను సార్వభౌమ । నిన్ను నెప్పుడు సేవి
స్తునీలవర్ణ॥ రా॥ ౬౦. నినుగానియాడితినీకృపగను
గొంటినిజము గారక్షింపనీవెయంటి । నీపాప్రపుగల
దని నీవులోకంబులగానియాడనేవేళగోరియుం
టి । బ్రహ్మాంబునీవనిపలుమాఱునిన్ను నేబ్రస్తుతి
సేయుదు పరమపురుష । దాసుండనని యుంటి
దయకు పాత్రుడ నంటినీకు సేవకుడను నెప్పు
గంటి । తల్లిదండ్రియునీవనితలచియుంటి । నేటని
వాడనైయుంటినిన్ను గొల్తు । కాచిరక్షించుమికన
న్ను కరుణతోడ॥ రా॥ ౬౧. ఆనాడెతెలియక నా
యాస మందితిఎన్నడుమీసేవనెరుగనైతి । ముక్తికి
మొదలనిమూలంబు తెలిసితే నీపాదకమలమ్ము నెమ్మి

కొల్తు ఇన్నసులభుడవనియున్నాళ్లుఎరిగితేఆనాడెమి
మ్ము నేనాశ్రయిస్తు । కర్మంబులెడబాపికరుణతోడను
తనన్ను నరసిరక్షించుమీయాదిపురుష । తలపులో
జాలసమ్మితితండ్రివనుచు । పుత్రవాత్సల్యానామీద
పొందుమీర । నిలిపిరక్షించుమికనన్ను నీరజాక్ష ౬౨.
హారామహాకృష్ణ హాయచ్యుతాయని కోరికొల్చెద
మిమ్ముకోర్కెలలర । ఈవేళ నావేళ నేవేళనైనను
ప్రాపుదాపనియేనుబ్రస్తుతింతు ! నారాయణసర్వణ
నామదినెప్పుడు కట్టివేసుక యుంచుకరుణతోడ ।
వామనశ్రీధర వసుధ పాలకనన్ను కాచిరక్షించు
మీఘనతమీర । నాకునిష్టుడవనినిన్ను నమ్మికొంటి ।
నీవుకాపాడకున్న నింకెవరుదిక్కు । నీకుప్రియుడ
ను మ్రొక్కెదనీరజాక్ష॥ రా॥ ౬౩. రామకీర్తనలె
వ్వరులాలిన్చివినువాడు వైకుంఠపురమున వదలకు
న్డు । కృష్ణనామంబెపుడుకీర్తించివినువాడు మధ్యమ
పురమందు నమరియుండు। మధుసూదనాయనిమ
రువక దలచితెమర్త్యకర్మంబులుమాయమౌను । గోవి
న్దనామంబుకోరి నాదము చేయదోషపాపంబులు
తొలగిపోవు । అచ్యుతానందగోవిందహరిముకుం

ద। పదవినాకిమ్మునిన్ను నేబాయకుండు । పద్మలోచ
న నాతండ్రిపరమపురుష॥ రా॥ ౯౪. నీభక్తులు భువా
రినిఖిలలోకంబులనిజముగాబ్రోతువునీలవర్ణ । నీకీర్తి
పొందుగానీకు సేవలు జేయుపరమపుణ్యుల కెల్లభ
వ్యపదము। భువిలోననీకీర్తిగొనియాడికీర్తించుమను
'జులకొద వునీమందిరంబు । భక్తుడైఈరీతిభజనచే
యగనీవుడుప్పొంగిఇత్తువుబప్పతోడ । నిట్టి సేవలుగొ
నినీవునిహపరములు । నాదరంబున నాకిమ్ముయాది
పురుష । గట్టిగానీవునన్ను జేపట్టువయ్య॥ రా॥ ౯౫.
యోగమార్గంబున నెగసెదనంటినా యోగంబువ
గలునాయొద్దలేవు । గగనమార్గంబున గదలెదనం
టినాకవచ భూషణ మేదిక మలనయన । ఆత్మమా
ర్గంబున నెగరెదనంటినాయాత్మనమ్మిన బంధువర
యలేదు । నభ్రమధ్యమ్మునసరిగెదనంటినా యు
శ్వవాహనమునాకలవిగాదు । నీదుదయదల్చినా
యందునిలిచియున్న । నఖిలలోకంబులెల్లనాకల్ప
మిపుడు। కుతుకమునన్ను బ్రోవుముకు వలయేశ
చిరకాలమును నేనుస్థిరమనియుంటినా జన్మ
కర్మంబులుజెప్ప నేల । శ్రీకృష్ణనామంబు స్థిరముని

యంటినా భయనివారణమౌను పరమపురుష। హృషికేశ మిమ్మునాహృదయంబులోనిల్పి కరుణతో గాతువు కమలనయన। మురహరనీకు నేము కుత్సితహస్తుడై మొక్కి సేవించిన మోక్షపదవి। సన్నుతించెదనిన్ను కౌసల్యాతనయ। చిత్తగింపుము నాయన్న శ్రీనివాస। శరణుజొచ్చితినీకును శరణు శరణు ॥రా॥ ౯౭. కైవల్యపదమునుఘనమనియంటి నాకైవల్యపదవిమిముగన్న చోటు। బ్రహ్మలోకం బాదిపదమని యంటినాబ్రహ్మాదులునిన్నె ప్రస్తుతింత్రు। ఇంద్రలోకమెనాకునిష్టంబటంటినాఅష్టది క్పతులుమిమ్మాశ్రయింత్రు। పదవిపదవులుగావుపరమాత్మ నీపాదపదవియేపదవికకంసహరణ। ఇట్టిపదవులునాకేల ఇనకులేశ। కష్టపెట్టకయేవేళకరుణజూడు। నిష్ఠతోనన్ను గావుమునీలవర్ణ ॥రా॥ ౯౮. కమలనాభుడ నిన్ను కన్నులజూచితేనన్నువిన్నును ఫలముస్వామినాథ। జలజలోచననినుశరణనివేడితెచేపట్టిరక్షించు శేషశయన। పరమాత్మపరమేశ పద్మలోచననినుకొనియాడ నేజాలగోరినాను। నారాయణ ముకుందనరహరినిన్ను నేనెప్పుడుసేవిం

తునీలవర్ణ। ఇటకురావయ్యా నాతండ్రి ఇనకులేశ। తడవు జేయక నన్నేలు ధర్మనిపుణ। నిల్వక నువేగరావయ్య నీరజాక్ష ॥రా॥ ౯౯. ధర్మంబుదలచిన దనకు నుజయమిచ్చు కర్మంబుదలచిన కాదుజయము। శాంతంబు మంచిది, శాశ్వతపదమొందు శత్రుత్వమునమహా చేటునొందు। కుటిలత్వమునను దుష్కృతమొంది మనుజుడు కుటిలత్వమేచేటుకువలయేశ। బంధులైనటువంటి బంధులగూడితే తనవెంటనొకరైనతగ్గిరారు। ఇట్టివారలు నాకేల ఇనకులేశ। నీకృపనాడెగట్టిగా గలుగజేసి। పరమపదమిచ్చినన్ను చేపట్టవయ్యా ॥రా॥ ౧౦౦. ఆవేళ యమునిచే నాయాసపడలేక నీవేళనేమిస్తు నెలపుతోడ। నాతల్లిదండ్రినినమ్మి నీపాదముల్పట్టి సేవించెదపద్మనాభ। శ్రీరామ శ్రీరామ శ్రీరామ అని మిమ్ముస్మరణచేసెదనయ్యా చక్రపాణి। కోదండకోదండకోదండరామునికొల్చి సేవించెదకోరిధీర। పద్మసంభవముఖసన్నుత పరమపురుష। నన్ను గాచిరక్షించుమనయముతోడ। కరుణతోననుజూడుమా కమలనయన। రామతారక దశరథ రాజతనయ ॥రా॥ ౧౦౧.

రామతారక శతకము. సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీరామతారకశతకము

శ్రీరామనామమే శృంగారవర్ణన సకలశాస్త్రవివేకసాధనంబు। శ్రీరామనామమేశృంగారచారిత్రసకలదానవిశేష సంగ్రహంబు। శ్రీరామనామమే శృంగారధ్యానంబుసకలతీర్థాచరణసత్ఫలంబు।శ్రీరామనామమే శృంగారచింతన సకలమంత్రరహస్యసంమతంబు। అనుచుబ్రహ్మాదిసురులెల్లననుదినంబు। భక్తితో రామమంత్రంబు పఠనజేసి। మ్రొక్కి సేవించిచెందిరి మోక్షపదవి। రామతారకదశరథ రాజతనయ॥ రా॥ ౧॥ జయరామనాయొక్క జిహ్వాపైమీనామయక్షరబీజములమరవ్రాసి। వాణినాపలుకుల వసియింపగాజేసి శత్రుయుచ్చాటనసలుపబూని। యుక్తియు బుద్ధియు యూహదాసునకిచ్చిభక్తితోమీపాద భజనయందు నాసక్తిబుట్టించి యమృతసారంబెల్లతారకశతకంబుత్వరితముగను। పలుకుపలికించు వేవేగ

పరమపురుష యింపుగాజదువువారికి నిహాముపర
ము । దాతమైయిచ్చిరక్షించుధన్యచరిత॥ రా॥ ౨॥
నరులార సేయుడి నారాయణస్మరణ మొక్కిక
సేవించితే మోక్షకారి । జనులార సేయుడి జయ
రామనామంబు కార్యార్థముల కెల్లగల్పవల్లి । ప్రజ
లార సేయుడీ పంకజాక్షునిపూజ సాయుజ్యపదవి
కి సాన్యకారి । మానవబుధులార మరువకదలచు
డీ పరమాత్మశబ్దంబుపాపహారి । పెక్కుమార్గంబుల
ను బోక ప్రేమచేత । భక్తితోరామమంత్రంబు హేర
న జేసి మ్రొక్కి సేవించిచెందుడీ మోక్ష పదవి॥౩.త
లచుడిజనులార తారకనామంబు గోవిందనామ
మే కొల్లగొనుడి । కృష్ణనామంబెప్డు గీర్తన జేయుడీ
మాధవనామంబు మరువకండి । హరినామకీర్తనలం
దందు సేయుడివాసుదేవస్మరణమరువకండి । విష్ణు
సంకీర్తనవిడువక సేయుడి నరసింహానామంబు న
మ్ముకొనుడి । కలియుగంబున జనులారకష్టపడక ।
నామకీర్తనపరులౌట నయముసుమ్మి । పునఃజన్మంబు
మరిలేదుపృథివియందు॥౪.పిపీపక నైనయొకసా
రైనను వెరచివెరపకనైన వేడ్కనైన । హరామహా

కృష్ణహా అచ్యుతా యనిభయముతో నైననుభక్తినైన
ప్రేమతో పుత్రులపేరుబెట్టియైనను చిలుకను బెం
చైనచెలిమినైన। భువిలోనకీర్తికి పురముగట్టియైన
ను వనతటాకములుంచివాంఛనైన। నీదునామంబు
బలుకుటనిఖిలసుఖము। గలుగువర్ధిల్లుపురుషుండు
ఘనత మెరయ। జనకర్తరంబులతనికిజెప్ప నేల॥౫ నీనా
మమేకదానిఖిలశాస్త్రములెల్ల పరలోకప్రాప్తికిసా
ధనంబు। నీనామమేకదా నిఖిలజీవులకెల్ల నఖిలవై
భవములకాలయంబు। నీనామమేకదానిర్మలా
త్ములజేయజ్ఞానజీవులకెల్లనౌషధంబు। నీనామమేక
దానిశ్చలభక్తుల కార్యసిద్ధికినాదికారణంబు। మని
మిచ్ఛేదించుదారిద్రదుఃఖమ్ముల్। వాసికెక్కించుసం
సారవార్ధిగడుప। శాశ్వతంబైన పదవిచ్చు జగతి
యందు॥౬ హరినామనీవునా యంతరంగమునందు
సాక్షివైయుండుట సత్యమైతె। పాపసంబాయెను
పాంచభౌతికమెల్ల కాయంబుజలములగడగనేల।
మమకారముడిగితేమానునుకర్మంబువేధించువేల్పు
ల వెదవనేల। చిత్తశుద్ధింబైనవీడనుకర్మంబు మో
హంబులుడిగితేమోక్షమదియె। స్వీయయాత్రనిజ

ముగానిలిచనేని మనసుదృఢమైతేచాలదామాయ
గెల్వ। భ్రాంతులుడిగితెబ్రహ్మంబుబట్టబయలు॥ ౭.
॥ కామితార్థమునిచ్చు కామధేనువుగల్గ వెలబెట్టిగో
వుల వెతుకనేల। మరణంబులేకుండమందుగలిగుం
డగా సభయులై యమునికి జడియనేల। కల్యాణ
మొసగెడి కల్పవృక్షముగల్గ వనపుష్ప ఫలముల
వాంఛయేల। అమరులకబ్బని యమృతంబుసేవిం
చమధురసంబులమీదమమతలేల । తారతమ్యం
బులీరీతి తథ్యమనుచు। భజన జేతురుమిమ్ముల బ్ర
హ్మవిదులు। స్తుతులు జేయుదురెప్పుడుసురలుగూ
డి॥ భూపతియైపుట్టిపృథివియేలగవచ్చు శత్రుసంహా
రంబు సేయవచ్చు। చౌషష్టివిద్యలుచదివిచెప్పగ
వచ్చు బహుమంత్రసిద్ధులుబడయవచ్చు। కోటికి
పడగెత్తి కొల్లబెట్టగవచ్చు సకలమంత్రంబులుచ
దువవచ్చు। గంగాదినదులకుగ్రుక్కున బోవచ్చు
నుత్తమాశ్రమములకరుగవచ్చు। మగుడజన్మంబు
రాకుండమాయగెలుచు। విద్యసాధించిశత్రులవి
రిచికట్టి। అరసిబ్రహ్మంబుగను గొనుటొండెగా
క॥ రా॥ ౮.

సతమనిదేహంబుసంతసిల్లగ నేల నిలుచునా యిదివట్టినీరుబుగ్గ। కాయంబునిలువదుకడుబ్రహ్మ కైనను ప్రాణంబునిలుచునాభ్రాంతిగాక। విభవం బుజూడకు విస్మయంబందకుసంపదలెప్పుడు సతము గాదు। పరులనావారనిపాటింప జెల్లదువెళ్లంగత న వారువెంటరారు। అనుచుతలపోసిబుధులెల్లయా సలుడిగి। మోహజాలంబులోబడ్డిమోసపోక। ని న్నుసేవింపుచుందురునీరజాక్ష౧౦.ఆవేళయమునిచే నాపద బడలేక జడిసియిప్పుడమిమ్ముదలచికొంటి। అపరాధి నపరాధి నపరాధినని మొక్కియాశ్ర యించితిమిమ్ము నప్రమేయ। శరణన్నమాత్రాన శంకలన్నియుమాని భయనివారక యనిభజన చేతు। యింతసులభుడవనియెరిగితేనిన్నాళ్లు యే మరియుందునాయెరుగనైతి।తెలిసెమీకృప నాకెల్ల తేటపడెను। మర్మమెరిగితిమీకీర్తిమహిమవింటి। గ ట్టుదాటితిపీ వెనాగతియటంటి॥రా॥౧౧.వరముదప్ప గధర్మవర్తనవర్తించివేదోక్తమర్మముల్వెదకిచూచి। శిష్టశీలురయొక్క శుశ్రూషణము చేసిసర్వతత్త్వధ్యా నంబు సంగ్రహించి। నార్దప్రదయాగసరు స్వాములు